- 75 ఏండ్ల రూల్ మోదీకి వర్తించదా?: కేజ్రీవాల్
- 'ఆయుష్మాన్' మాకొద్దు: ప్రైవేటు దవాఖానలు
- 50% మించి ఓట్లొస్తేనే నోటా ఎఫెక్ట్: మాజీ సీఈసీ
- కాంగ్రెస్‌కు రాహుల్ వయస్సుకన్నా తక్కువ సీట్లు
- ఇజ్రాయెల్‌కు ఇరాన్ అణుబాంబు హెచ్చరిక

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' లో..



సోమవారం MONDAY 13.5.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 339 ‖ వెల (Price) రూ.6.50 | షష్ఠి

సోమవారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-40. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి రాత్రి 2-51 వరకు. నక్షత్రం: పునర్వసు ఉదయం 11-23 వరకు, తదుపరి పుష్యమి. వర్జ్యం: రాత్రి 7-57 నుంచి రాత్రి 9-41 వరకు. రాహుకాలం: ఉదయం 7-22 నుంచి ఉదయం 8-59 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-38 నుంచి పగలు 1-29 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-13 నుంచి సాయంత్రం 4-04 వరకు. అమృతకాలం: ఉదయం 8-53 నుంచి ఉదయం 10-33 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


- అన్నదాత రణం.. ఆదుకోని ప్రభుత్వం



- అకాల మరణం.. ఎవరిదీ పాపం!



## వడ్లు కొనకపోతే ఓట్లేయం

**అంబాజీపేట కొనుగోలు కేంద్రంలో 10 రోజులుగా నిలిచిన కాంటా**

**వానలతో రైతుల ఆందోళన.. అయినా తూకమేయని అధికారులు**

**వడ్లు వెంటనే కొనాలంటూ మెదక్ - చేగుంట హైవేపై రాస్తారోకో**

**సర్కారు దిగిరాకుంటే ఓటింగ్‌లో పాల్గొనబోమంటూ రైతుల హెచ్చరిక**

కొద్ది వారాలుగా రాష్ట్రంలో రైతు రోడ్డెక్కని రోజు లేదు.. ఆందోళనకు దిగని దినం లేదు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామంటూ ప్రభుత్వం లెక్కలు చెప్తున్నప్పటికీ.. కాంటా జరుగదు. మద్దతు దొరకదు. దళారీ చెప్పిందే ధర. కొన్నదే ధాన్యం. వడ్లు కుప్ప పోసుకుని కూర్చున్న రైతు సాయం కోసం ఎదురుచూస్తూనే ఉన్నాడు. గాలివానో, రాళ్లవానో వస్తే.. ధాన్యం తడువకుండా తండ్లాడుతూనే ఉన్నాడు. రాష్ట్రమంతా కొనుగోళ్లు సాఫీగా సాగుతున్నాయని మంత్రులు చెప్తుంటే.. మరి రోడ్డెక్కుతున్న రైతులంతా ఎవరు? పంట కొంటరేమోనన్న తండ్లాటలో కోల్పోతున్న ప్రాణాలెవరివి? వడ్లకుప్ప వద్దే కుప్పకూలినవాళ్ల జాబితాలో ఇప్పుడు మరో ఇద్దరు చేరారు. › 7

## వడ్లు ఎత్తి ఉంటే బతికేటోళ్లు!

- సకాలంలో కాంటాలు వేయని ప్రభుత్వం
- నాలుగైదు రోజులుగా ఎదురుచూసిన రైతు
- ఆదివారం మృత్యువై ముంచుకొచ్చిన వాన
- టార్పాలిన్‌లు కప్పుతుండగా పిడుగుపాటు
- వడ్ల రాశివద్దే కుప్పకూలిన తాత, మనుమడు
- మెదక్ జిల్లా రామోజిపల్లిలో విషాదం

**పెద్దశంకరంపేట మండలం రామోజి పల్లికి చెందిన తాతా మనుమడు పొల్వంచ శ్రీరాములు (45), శివరాజ్ (13) కొనుగోలు కేంద్రంలోని తమ ధాన్యంపై టార్పాలిన్లు కప్పేందుకు వెళ్లి పిడుగుపాటుకు గురయ్యారు. వడ్ల కుప్ప వద్దే ప్రాణాలొదిలారు.** › 7

- రేవంత్ 'ఆట' విడుపు



హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీలో యువకులతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## కోడ్ అమల్లో ఉన్నా ఆడిందే 'ఆట'!

- రాష్ట్రంలో ఎన్నికల సంఘం ద్వంద్వ వైఖరి!
- అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు అనుమతి నిరాకరణ
- ప్రచార ఎజెండాతో ఫుట్‌బాల్ ఆడిన సీఎం
- వేములవాడలో మంత్రి పొన్నం బైక్‌ర్యాలీ › 5
- ఈసీ ప్రేక్షకపాత్రపై నిపుణులు, నెటిజన్ల ఫైర్

# 13 సీట్లలో బీఆర్‌ఎస్ ముందంజ!

**కాంగ్రెస్‌కు రెండు, బీజేపీకి ఒకటే.. బీఆర్‌ఎస్‌తోనే కాంగ్రెస్, బీజేపీ పోటీ**

**ఐదు నెలల్లోనే మారిన ముఖచిత్రం.. తెలంగాణ రాజకీయం తలకిందులు**

**మలుపు తిప్పిన కేసీఆర్ బస్సుయాత్ర.. రాజకీయ పరిశీలకుల విశ్లేషణ**

Political Analysis



హైదరాబాద్, మే 12 (నమస్తే తెలంగాణ): ఐదు నెలల క్రితంతో పోల్చితే రాష్ట్రంలో రాజకీయ వాతావరణం పూర్తిగా మారిపోయిందా? స్వల్ప తేడాతో అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్‌ఎస్.. 150 రోజుల్లోనే మళ్లీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవించిందా? ఇవాళ జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అత్యధిక స్థానాల్లో విజయం సాధించబోతున్నదా? అంటే అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు, పాత్రికేయులు. ఇవాళ పోలింగ్ జరగనున్న 17 లోక్‌సభ సీట్లలో దాదాపు పదమూడింటిని కారు పార్టీ కైవసం చేసుకోనే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. స్వయంకృతాపరాధాల కారణంగా కాంగ్రెస్‌కు పెనుదెబ్బ తగలబోతున్నదని, అది రెండు సీట్లకే పరిమితమయ్యే అవకాశం ఉన్నదని వారు పేర్కొంటున్నారు. ఇక, సోషల్ మీడియా హైప్‌లో చిక్కుకున్న బీజేపీకి కేవలం ఒకే ఒక స్థానంలో పరిస్థితి మెరుగ్గా ఉన్నదని, యథాప్రకారం మజ్లిస్‌కు ఒక్కసీటు దక్కబోతున్నదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. మొత్తమ్మీద చూస్తే బీఆర్‌ఎస్‌కు 13, కాంగ్రెస్‌కు 2, బీజేపీకి 1, మజ్లిక్‌కు 1 స్థానాలు దక్కే అవకాశం ఉన్నదని అభిప్రాయపడుతున్నారు. 'అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన పరిణామాల్లో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం.. కేవలం కాంగ్రెస్, బీజేపీ మధ్య కేంద్రీకృతమైనట్టు ఒక ప్రచారం ముమ్మరంగా సాగింది. బీఆర్‌ఎస్ అసలు సీనులో లేదని నిరూపించటానికి రెండు జాతీయ పార్టీలు చేయని ప్రయత్నం లేదు. అయితే, లోక్‌సభ › 2వ పేజీలో



## నేడే పోలింగ్

- తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు ఓటింగ్
- ఆంధ్రాలో అసెంబ్లీ, లోక్‌సభ సీట్లకు కూడా...
- రాష్ట్రంలో 35వేల కేంద్రాలు.. 3.32 కోట్ల ఓటర్లు
- నిర్దేశిత కేంద్రాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది
- ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్
- 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 4 వరకే › 2

## పైసలిస్తే నోరెత్తను



- పార్లమెంటులో అదానీ, అంబానీకి వ్యతిరేకంగా ఒక్క మాటా మాట్లాడను › 8
- కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధిర్ రంజన్
- ఐఎన్‌సీ అంటే 'ఐ నీడ్ కరప్షన్': విపక్షం

## సందేశ్‌ఖాలీలో నిరసనకు కూలీలు

- 70 మంది మహిళలకు 2 వేల చొప్పున ఇచ్చాం
- లైంగిక దాడి ఘటన సువేందు అధికారి సృష్టి › 8
- వీడియోలో బీజేపీ నేత గంగాధర్ కయాల్ వెల్లడి


## ఐఐటీయన్లకూ కొలువుల్లేవ్!

- క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో దక్కని ఉద్యోగాలు › 9
- ఆర్టీఐ ద్వారా వెల్లడి

# పొంచి ఉన్న మరో ముప్పు

## ఇగ చేయొద్దు తప్పు

- కత్తి మొనపై తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం
- దెబ్బ కొట్టేందుకు వేచిచూస్తున్న ఢిల్లీ టక్కరితనం
- ఇప్పటికే యూటీ, ఉమ్మడి రాజధాని హెచ్చరికలు
- ఇచ్చంపల్లి నుంచి గోదావరిని తరలించే కుతంత్రం
- జిల్లాలకు ఎసరు.. రైతుసంక్షేమాన్నీ రద్దుచేసే కుట్ర
- రాష్ట్ర ఆకాంక్షలకు పూచీ ఇవ్వని బీజేపీ, కాంగ్రెస్
- ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో రెండు పార్టీల నేతలు
- అప్రమత్తంగా లేకపోతే 60 ఏండ్ల పోరాటం వృథా
- స్వీయ రాజకీయ చైతన్యమే రాష్ట్రానికి శ్రీరామరక్ష
- ఎన్నికల కీలక వేళ తెలంగాణ సమాజం ఆలోచన



తెలంగాణ అస్తిత్వానికీ, ఆత్మగౌరవానికీ ముప్పు రాబోతున్నదా? తెలంగాణ ప్రయోజనాలు కాటగలవనున్నాయా? తెలంగాణ సమాజం పదేండ్లుగా అనుభవించిన స్వీయ నిర్ణయాధికారం ప్రమాదంలో పడిందా? అంటే.. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నేపథ్యంగా సాగిన రెండు జాతీయ పార్టీల వ్యవహారం అవుననే సమాధానం ఇస్తున్నది. ఇటువంటి పరిస్థితుల్లో తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండి తన చైతన్యాన్ని చాటాల్సిన అనివార్యతలు నెలకొన్నాయని సామాజికవేత్తలు హెచ్చరిస్తున్నారు. 'మన వేలుతో మన కన్నునే పొడిచే' రీతిలో ఢిల్లీ టక్కరితనాన్ని కాంగ్రెస్, బీజేపీలు ప్రదర్శించాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. 'సర్దుకుపోదాం.. వాళ్లూ మన వాళ్లే' అని ఏమరపాటుగా ఉన్న కారణానికి ఆరు దశాబ్దాలపాటు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని గుర్తుచేస్తున్నారు.

హైదరాబాద్, మే 12 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ శాశ్వత ప్రయోజనాలను కొల్లగొట్టేందుకు పోటీపడ్డాయే తప్ప తెలంగాణ ఆకాంక్షలకు పూచీ ఇవ్వలేకపోయాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి కీలకమైన సమయంలో తెలంగాణ సమాజం తెలివైన నిర్ణయం తీసుకోవాలని ఉద్బోధిస్తున్నారు. వ్యక్తిగత అంశాలను ముందుపెట్టి తెలంగాణ వ్యవస్థీకృత ఆత్మను ఆగం చేయొద్దని హితవు పలుకుతున్నారు. దాదాపు నెలరోజులుగా ఆ పార్టీల ప్రచారాంశాల్లో చోటుచేసుకున్న కీలకమైన అంశాలను లోతుగా విశ్లేషిస్తున్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా పలు › 5వ పేజీలో



## కరెంటు ఆగమాయె వెలుగులు ఆగిపాయె



- రాష్ట్రంలో మాయమవుతున్న విద్యుత్తు కాంతులు
- అప్రకటిత విద్యుత్తు కోతలతో ప్రజలు సతమతం
- రిపేర్ షాపుల్లో లైన్లు.. సబ్ స్టేషన్ల కాడ ధర్నాలు
- షాపుల ముందు జనరేటర్లు.. బాయికాడ నిద్రలు
- రాష్ట్రంలో మళ్లీ ఇన్వర్టర్లు వచ్చె.. ఇన్వెస్టర్లు పాయె
- ఐదు నెలల్లో రాష్ట్ర విద్యుత్తు రంగం తారుమారు

అంధకారాన్ని చీల్చిన కాంతిరేఖలు కనుమరుగైనయ్. వెలుగు జిలుగుల రాష్ట్రాన్ని మళ్లీ కరెంటు చీకట్లు కమ్ముకున్నయ్. అప్రకటిత కోతలు మొదలైనయ్. సబ్‌స్టేషన్లు ధర్నాలతో దద్దరిల్లుతున్నయ్. ట్రాన్స్‌ఫార్మర్లు పేలుతున్నయ్.. మోటర్లు కాలుతున్నయ్.. పంటలెండుతున్నయ్.. జనం మళ్లీ ఇన్వర్టర్లు కొంటున్నరు.. పారిశ్రామికవాడలు వణుకుతున్నయ్. ఇన్వెస్టర్లు వాపస్ పోతున్నరు. ఇదీ రాష్ట్రంలోని తాజా పరిస్థితి. రెప్పపాటు కూడా కరెంటుపోని తెలంగాణ నిన్నటి వెలుగుల వైభవం. కండ్లముందే చీకట్లు అలుముకుంటున్న విషాద దృశ్యం ఇప్పటి కటిక నిజం. › 3


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 71 | 135 | 228 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 157 | 259 |

Conditions Apply.

Issued in the interest of consumers




## 5 నెలల్లో రియల్ ఢమాల్!

- స్థిరాస్తి రంగంలో భారీ కుదుపులు
- భూముల క్రయవిక్రయాలపై దెబ్బ
- సాగు సంక్షోభంతో భూమి ధర డౌన్
- వ్యాపారుల్లో ఆర్‌ఆర్ ట్యాక్స్ భయం
- సర్కారు నిర్ణయాలతో పునరాలోచన

*2022 డిసెంబర్ నుంచి 2023 మే 10వ తేదీ మధ్య.. ఐదు నెలల కాలంలో జరిగిన వ్యవసాయ భూముల క్రయ విక్రయాల సంఖ్య* - 3.55 లక్షలు

*నిరుడు డిసెంబర్ నుంచి శుక్రవారం వరకు.. ఐదు నెలల కాలంలో జరిగిన వ్యవసాయ భూముల క్రయ విక్రయాల సంఖ్య* - 2.53 లక్షలు › 7

*అంటే.. తగ్గిపోయినవి దాదాపు లక్ష రిజిస్ట్రేషన్లు!*